అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 10, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :287 | పేజీలు :06

కేటీఆర్‌కు మరో షాక్

- బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు
- అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ ఫిర్యాదు

05

కరప్షన్ పాయింట్

- అవినీతికి అడ్డాగా ఏనుమాముల గోడౌన్
- ఎంఎల్ఎస్ పాయింట్‌లో భారీగా అక్రమాలు
- అదనపు ఆమ్దాన్ కోసం ఉద్యోగుల అడ్డదారులు
- సన్నబియ్యం సరఫరాలో హమాలీల చేతివాటం
- ఒక్కో రేషన్ షాప్ నుంచి రూ. 4వేలు వసూలు
- ఖిలా వరంగల్, వరంగల్, గీసుగొండ మండలాల్లో మొత్తం 190 రేషన్ దుకాణాలు
- చూసీచూడనట్లు వదిలేస్తున్న ఉన్నతాధికారులు
- రంగంలోకి నిఘావర్గాలు..
- గోడౌన్‌లో అసలేం జరుగుతోందన్న అంశంపై ఆరా

04

వరంగల్ జిల్లా ఏనుమాముల గోడౌన్‌లోని మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా మారిపోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలుస్తోంది. గోదాం నుంచి సరఫరా చేసే సన్నబియ్యంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం 190 రేషన్ షాపులకు ఒక్కో దుకాణానికి మొత్తం 11 క్వింటాళ్లు (22 బస్తాలు) చొప్పున సన్నబియ్యం ఇక్కడి నుంచే ప్రతి నెల అందజేస్తుంటారు. ఈ క్రమంలోనే హమాలీల ద్వారా రేషన్ డీలర్ల నుంచి రూ. 4 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేగాక ప్రతినెల ఇచ్చే పీడీఎస్ రైస్ నుంచి క్వింటాల్‌కు సుమారు రెండు కిలోల పైచిలుకు వరకు కోతపెడుతున్నట్లు గతంలో నుంచి ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గోడౌన్‌లో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఉన్‌తాధ ికారుల వరకు ఈ దందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్లు సమాచారం. గోడౌన్‌లో అసలేం జరుగుతోందన్న అంశంపై ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఏ జోన్‌లో ఎవరు?

ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 11
ఇద్దరు మంత్రులు ఏ జోన్‌లో ఉన్నారని చర్చ

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతంత్ర సంస్థతో ఆయా నియోజకవర్గాల్లో సర్వే చేయించినట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. సర్వే చేసిన సంస్థ ఎమ్మెల్యేలను రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా విభజించినట్లు తెలుస్తోంది. పనితీరు సంతృప్తికరంగా ఉన్నవాళ్లను గ్రీన్‌జోన్, మధ్యస్తంగా ఉన్నవాళ్లను ఆరెంజ్ జోన్, ప్రజలకు దూరమైన వాళ్లను రెడ్ జోన్‌లో చేర్చినట్లు చర్చ జరుగుతోంది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 స్థానాలకుగాను 11 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరిలో ఇద్దరు మంత్రులను మినహాయిస్తే 9 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు ఏ జోన్‌లో ఉన్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిలో నలుగురు ఎమ్మెల్యేలు గ్రీన్ జోన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ముగ్గురు ఎమ్మెల్యేలు ఆరెంజ్ జోన్‌లో ఉండగా, మిగిలిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలు రెడ్ జోన్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటూ సొంత పనుల్లో మునిగితేలుతున్న రెడ్‌జోన్‌లోని ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను పద్ధతి మార్చుకోవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- నలుగురు ఎమ్మెల్యేలు గ్రీన్ జోన్‌లో ఉన్నట్లు ప్రచారం
- ముగ్గురు ఆరెంజ్‌లో ఉన్నట్లు వినికిడి
- మరో ఇద్దరు రెడ్ జోన్‌లో ఉన్నట్లు టాక్..

02

ఘరానా మోసం

- రూ. 40 లక్షలకు ఎగనామం
- రైతులను నిండా ముంచిన మాజీ వార్డు సభ్యుడు
- 2022లో సుమారు 2 వేలకు పైచిలుకు టన్నుల ధాన్యం కొనుగోలు
- తొలుత రూ. 5 లక్షలు చెల్లింపు.. తర్వాత ముఖం చాటేసిన వైనం
- రెండేళ్లుగా అన్నదాతల ముప్పతిప్పలు
- న్యాయంచేయాలంటూ బాధితుల వేడుకోలు
- వర్ధన్నపేట మండలం చెన్నారంలో ఘటన

05

కాళేశ్వరంపై సర్కార్ స్పెషల్ ఫోకస్!!

- పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు
- ప్రత్యేక దృష్టిసారిస్తున్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
- కాళేశ్వరం ఆలయాన్ని పరిశీలించిన దేవాదాయ కమిషనర్
- మహాకుంభాభిషేకం పుష్కరాల ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

03

శుక్రవారం
10.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఏ జోన్‌లో ఎవరు ?

- ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 11
- ఇద్దరు మంత్రులు ఏ జోన్‌లో ఉన్నారని చర్చ
- నలుగురు ఎమ్మెల్యేలు గ్రీన్ జోన్‌లో ఉన్నట్లు ప్రచారం
- ముగ్గురు ఎమ్మెల్యేలు ఆరెంజ్‌లో ఉన్నట్లు వినికిడి
- మరో ఇద్దరు రెడ్ జోన్‌లో ఉన్నట్లు టాక్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతంత్ర సంస్థతో ఆయా నియోజకవర్గాల్లో సర్వే చేయించినట్లు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. సర్వే చేసిన సంస్థ ఎమ్మెల్యేలను రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా విభజించినట్లు తెలుస్తోంది. పనితీరు సంతృప్తికరంగా ఉన్నవాళ్లను గ్రీన్‌జోన్, మధ్యస్తంగా ఉన్నవాళ్లను ఆరెంజ్ జోన్, ప్రజలకు దూరమైన వాళ్లను రెడ్ జోన్‌లో చేర్చినట్లు చర్చ జరుగుతోంది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 స్థానాలకుగాను 11 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరిలో ఇద్దరు మంత్రులను మినహాయిస్తే 9 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు ఏ జోన్‌లో ఉన్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిలో నలుగురు ఎమ్మెల్యేలు గ్రీన్ జోన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ముగ్గురు ఎమ్మెల్యేలు ఆరెంజ్ జోన్‌లో ఉండగా, మిగిలిన మరో ఇద్దరు ఎమ్మెల్యేలు రెడ్ జోన్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటూ సొంత పనుల్లో మునిగితేలుతున్న రెడ్‌జోన్‌లోని ఆ ఇద్దరు ఎమ్మెల్యేల పద్ధతి మార్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

కొత్త టెన్షన్..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 65 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో 28 మంది రెడ్‌జోన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరంతా నియోజకవర్గానికి సమయం కేటాయించట్లేదని సర్వేలో తేలినట్లు టాక్ వినిపిస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో నష్టం తప్పదని అధికార పార్టీలో ఆందోళన నెలకొంది. 40 శాతం మంది వారి సొంత నియోజకవర్గాలను పట్టించుకోవడంలేదని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అందరి రిపోర్టులు తనవద్ద ఉన్నాయని చెబుతుండటంతో ఆయా ఎమ్మెల్యేల్లోనూ కొత్త టెన్షన్ మొదలైనట్లు తెలుస్తోంది. ఏకంగా ఐదుగురు మంత్రుల పని తీరుపై వారి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు పెదవి విరవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా తమ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందన్న ఆసక్తి ఇటు, ప్రజలు, అటు పార్టీ శ్రేణుల్లోనూ నెలకొంది.

ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన

- 26 నుంచి ఆకస్మిక తనిఖీలు
- రిపబ్లిక్ డే నుంచి కొత్త పథకాలు అమలు
- అర్హులకే సంక్షేమ ఫలాలు చేరాలి
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం పంపిణీ పథకాలు అర్హులకే చేరాలని సూచించారు. ఈనెల 26 నుంచి తాను జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని తెలిపారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈనెల 26 నుంచి ప్రారంభించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు లబ్ధిదారుల జాబితా తయారీపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి ఈ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.

అనర్హులకు భరోసా ఇవ్వొద్దు

ఈనెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని, అన్ని జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సాగు యోగ్యమైన భూములకే రైతు భరోసా చెల్లించాలని నిర్దేశించారు. పంట వేసినా, వేయకున్నా సాగుయోగ్యమైన భూమికి రైతుభరోసా ఇవ్వాలని స్పష్టం చేశారు. అనర్హులకు మాత్రం రైతు భరోసా ఇవ్వొద్దని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. సాగుకు అక్కరకు రాని భూములను గుర్తించి రైతు భరోసా నుంచి మినహాయించాలని సూచించారు. అంతేగాక ఈ నాలుగు పథకాల అర్హుల కోసం రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.

సంక్రాంతికి మరో 26 ప్రత్యేక రైళ్లు

అక్షరదర్బార్, హైదరాబాద్: సంక్రాంతి రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడపనుంది. పలు స్టేషన్ల మధ్య మొత్తం 26 ప్రత్యేక రైళ్లను అదనంగా నడపాలని నిర్ణయించింది. ఈ రైళ్లు జనవరి 10 నుంచి 17 వరకు సర్వీసులందించనున్నాయి. విశాఖపట్నం – చర్లపల్లి మధ్య పలు జన సాధారణ్ రైళ్లను నడపనున్నారు. ఈ అన్‌రిజర్వ్డ్ స్పెషల్ రైళ్లు చర్లపల్లి–విశాఖపట్నం స్టేషన్ల మధ్య జనవరి 10 నుంచి 17 మధ్య తేదీల్లో మొత్తం 16 జన సాధారణ్ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. సికింద్రాబాద్– అర్సికెరే (కర్ణాటక), బెంగళూరు – కలబుర్గి స్టేషన్ల మధ్య మరికొన్ని సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈ జనసాధారణ్ ప్రత్యేక రైళ్లన్నీ జనరల్ కోచ్‌ల్లో ప్రయాణించే ప్రయాణికులకు సులభతరం చేయడానికి అన్‌రిజర్వ్‌డ్ కోచ్‌లను కలిగి ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది.

అన్నింటికీ సిద్ధంగా ఉండాలి

- నేతలందరూ ప్రజల్లోనే ఉండాలి
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- మాజీ సీఎంతో కేటీఆర్ భేటీ
- ఫార్ములా-ఈ రేసు కేసుపై చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నింటినీ సిద్ధంగా ఉండాలని, ప్రజల కోసం అనునిత్యం పోరాడాలని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించినట్లు సమాచారం. కేసులు సహజమేనని ప్రస్తుత ముఖ్యమంత్రి కొంచెం ఎక్కువ చేస్తున్నారని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యతిరేకతను కాంగ్రెస్ మూటగట్టుకొందని కేసీఆర్ చెప్పినట్లు సమాచారం. నేతలందరూ సమస్యల ఆధారంగా ప్రజల్లో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

దిశానిర్దేశం

ఫార్ములా– ఈ రేసు కేసులో ఏసీబీ విచారణకు హాజరైన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇవాళ ఆపార్టీ అధినేత కేసీఆర్‌ను కలిశారు. కొంత మంది ముఖ్యమైన పార్టీ నేతలతో కలిసి ఆయన ఎర్రవల్లిలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. తండ్రితో కాసేపు విడిగా సమావేశమైన కేటీఆర్ విచారణకు సంబంధించిన అంశాలను ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఫార్ములా–ఈ రేసు కేసులో ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలు, ఇచ్చిన సమాధానాలు సహా అన్ని అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకెళ్లినట్లు సమాచారం. న్యాయపరంగా సహా ఇతరత్రా అంశాలపై అనుసరించాల్సిన విధానాలను తన కుమారుడుకి కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. మరోవైపు ఫార్ములా–ఈ రేసు కేసులో విచారణ కోసం ఈనెల 16న కేటీఆర్ ఈడీ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంది.

'కాళేశ్వరం' పై సర్కార్ ఫోకస్..!

- ఆలయంలో పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు
- ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు
- దేవాలయాన్ని పరిశీలించిన దేవాదాయ కమిషనర్
- మహా కుంభాభిషేకం, పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష



అక్షర దర్బార్, కాటారం :దక్షిణ కాశీగా పేరు గాంచిన కాళేశ్వరం దేవాలయ అభివృద్ధిపై తెలంగాణ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. కాళేశ్వరం ఆలయ ప్రాంతంలో జరిగే ప్రతీ దైవ కార్యాన్ని వైభవంగా జరిపేలా ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. ఇందుకు స్థానిక నియోజకవర్గం నుండీ మంత్రిగా ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ మరింత తోడు కావడంతో అభివృద్ధి దిశగా అడుగులు పెడుతుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 7 నుండీ 9వ తేదీ వరకు కాళేశ్వరం లో జరగబోయే మహా కుంభాభిషేకాన్ని అత్యంత వైభవోపేత్తంగా నిర్వహించేందుకు రూపకల్పన చేసుకుని ఎప్పటికప్పుడూ సమీక్షలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ శ్రీధర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో పర్యటించారు. ముందుగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 7 నుండి 9 వరకు ఆలయంలో జరిగే మహాకుంభాభిషేకానికి హాజరయ్యే భక్తుల కోసం ఏర్పాట్లు చేయాలని, అలాగే మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాల వరకు పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అగనం కలెక్టర్ విజయలక్ష్మి , పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో మారుతి, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఏఎస్పీ బోనాల కిషన్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి సన్నిధిలో దొంతి దంపతులు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

అక్షర దర్బార్, నర్సంపేట : తిరుమల శ్రీవారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,శాలిని రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం ఎమ్మెల్యే దొంతి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు అవియుక్తరెడ్డి, కుమార్తె అనన్య రెడ్డి పాల్గొన్నారు

హామీల అమలులో ప్రభుత్వం ఫెయిల్

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

అక్షర దర్బార్, రేగొండ: కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఫెయిల్ అయిందని భూపాలపల్లి బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతిరావు అన్నారు.ఈ మేరకుఆయన శుక్రవారం రేగొండ తాహసిల్దార్ శ్వేత రావుకు బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడుస్తున్నా పెట్టుబడి సాయం పై స్పష్టత ఇవ్వలేదని మండిపడ్డారు. అలాగే రైతు కూలీలకు కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇస్తామన్న భరోసాపై ఊసే లేదని, కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఫసల్ బీమాను కూడా రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను త్వరలో అమలు చేయకుంటే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, మండల సీనియర్ నాయకులు దాసరి తిరుపతిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గన్ రెడ్డి లింగారెడ్డి, నాయకులు బండారి రవి, సాదు దేవేందర్, కాంతాల నారాయణరెడ్డి, శ్రీరాముల సంతోష్, సుంకరి మనోహర్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న తిరుపతిరావు

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ ఎ. రవికుమార్

ఎంజేపీటీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, డిక్షనరీలు పంపిణీ

అక్షర దర్బార్, దుగ్గొండి : ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ ఎ. రవికుమార్ విద్యార్థులకు సూచించించారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే గిర్నిబావి బాలుర పాఠశాలలో వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు, డిక్షనరీలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎం జె పి టి గురుకుల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ కలెక్టర్ గారు తీసుకున్న నిర్ణయం పదవ తరగతి విద్యార్థులకు ఒక మంచి ప్రేరణగా ఉపయోగపడలని అన్నారు విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు ప్రతి ఒక్కరూ 10/10 సాధించే పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని తెలిపారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ శేఖర్ R I మైన్స్ గారు,శ్రీలత డిప్యూటీ వార్డెన్, హౌస్ మాస్టర్లు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు ప్యాడ్లు అందజేసిన దాతలు

స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆద్వర్యంలో నర్సంపేటలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ అవేర్నెస్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఏఓ. సురేష్ పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతినీ చాటి చెప్పారని, హిందుత్వాన్ని జాగృత పరిచారని, ఆయన జీవితాన్ని ప్రతి విద్యార్థి కూడా ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఏఓ సురేష్ మాట్లాడుతూ విద్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువులపై దృష్టి పెట్టాలని, అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పారపు గణేష్, నెక్కొండ జాయింట్ సెక్రెటరీ దాసరి గణేష్, కార్యకర్తలు సాయి, ప్రణయ్, అభి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏబీవీపీ నేత రాజ్ కుమార్

కాళేశ్వరం టెంపుల్ కు సహాయ కమిషనర్ ను కేటాయించాలి

అక్షర దర్బార్, కాటారం : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర దేవాలయానికి సహాయ కమిషనర్ స్థాయి అధికారిని కేటాయించాలని మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాపు కోరారు. ఈ మేరకు కాళేశ్వరం విచ్చేసిన తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ కు రాజబాపు వినతి పత్రాన్ని అందజేశారు.దక్షిణ కాశీగా పేరు గాంచిన కాళేశ్వరాలయం లో ఒకే పానవట్టంపై రెండు లింగాలు ఉండగా భక్తులు అత్యంత భక్తిని చాటుకుంటుండగా దేశం నలుమూలల నుండీ భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని వినతి పత్రం ద్వారా వివరించారు. కాళేశ్వరం లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాజబాపు కోరాడు.

కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న రాజబాపు

శుక్రవారం
10.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కరప్షన్ పాయింట్

అవినీతికి అడ్డాగా ఏనుమాముల గోడౌన్

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

వరంగల్ జిల్లా ఏనుమాముల గోడౌన్లోని మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా మారిపోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలుస్తోంది. గోదాం నుంచి సరఫరా చేసే సన్నబియ్యంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం 190 రేషన్ షాపులకు ఒక్కో దుకాణానికి మొత్తం 11 క్వింటాళ్లు (22 బస్తాలు) చొప్పున సన్నబియ్యం ఇక్కడి నుంచే ప్రతి నెల అందజేస్తుంటారు. ఈక్రమంలోనే హమాలీల ద్వారా రేషన్ డీలర్ల నుంచి రూ. 4 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేగాక ప్రతినెల ఇచ్చే పీడీఎస్ రైస్ నుంచి క్వింటాల్‌కు సుమారు రెండు కిలోల పైచిలుకు వరకు కోతపెడుతున్నట్లు గతంలో నుంచి ఆరోపణలున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గోడౌన్లో పనిచేసే సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఈ దందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే నిఘా వర్గాలు రంగంలోకి దిగినట్లు సమాచారం. గోడౌన్లో అసలేం జరుగుతోందన్న అంశంపై ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ప్రతినెల 1900 టన్నుల బియ్యం..

వరంగల్ జిల్లాలో మొత్తం 509 రేషన్ షాపులుండగా, వరంగల్, నర్సంపేట, వర్ధన్నపేట మూడు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పీడీఎస్ బియ్యం రేషన్ డీలర్లకు సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి మొత్తం 41,0017 టన్నుల పీడీఎస్ రైస్‌ను కార్డుదారులకు ప్రతినెల పంపిణీ చేస్తున్నారు. ఏనుమాములలోని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచే ప్రతినెల 1900 టన్నుల రేషన్ బియ్యం ఖిలా వరంగల్, వరంగల్, గీసుగొండ మండలాల్లోని 190 రేషన్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ప్రతినెల 1వ తేదీన ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి పీడీఎస్ రైస్ సరఫరా చేస్తుంటారు. కానీ, హమాలీల ఆందోళనతో కొద్దికాలం ఆగిపోయింది. ఎట్టకేలకు ఆందోళన విరమించడంతో ఈనెల 8 నుంచి బియ్యం రేషన్ దుకాణాలకు పంపిస్తున్నారు. ఒక్కో రేషన్ షాపునకు 11 క్వింటాళ్ల చొప్పున సన్నబియ్యం అందజేస్తున్నారు. ఈక్రమంలోనే ఒక్కో రేషన్ డీలర్ నుంచి రూ. 4 వేలు తీసుకొని సన్నబియ్యం అందజేస్తున్నారు. హమాలీలను ముందుపెట్టి గోడౌన్లో పనిచేసే కీలక అధికారి ఈ దందాకు తెరలేపినట్లు సమాచారం.

ఇష్టారాజ్యం..

రేషన్ డీలర్లకు సరఫరాచేసే సన్నబియ్యంలో కమీషన్‌తోపాటు మిగులు బియ్యం ద్వారా ప్రతి సంవత్సరం రూ. కోట్ల రూపాయలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ దందాలో గోడౌన్ అధికారి కీలకంకాగా.. సివిల్ సప్లై శాఖలోని ఉన్నతాధికారుల వరకు వాటాలు పొందుతున్నట్లు సమాచారం. ఇదంతా తెలిసినప్పటికీ తమను వేధింపులకు గురిచేస్తారని, షాపులపై దాడులు చేస్తారన్న భయంతో రేషన్ డీలర్లు నోరు మెదపడంలేదు. అంతేగాక తాము నష్టపోకుండా ఆ భారాన్ని సామాన్య ప్రజలపై మోపుతున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద అవినీతి బాగోతం జిల్లాస్థాయి అధికారులకు తెలిసినప్పటికీ వారు చూసీచూడనట్లుగా వ్యవహరి స్తుండటం గమనార్హం.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్య అతిథులు

సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే..

అక్షర దర్బార్, పరకాల : యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఆర్డీవో డాక్టర్ కే నారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంట్రన్స్ వద్ద సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి వివేకానంద జీవితము సమాజంలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను చిన్నప్పటి నుండే విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అనిత రామకృష్ణ , మున్సిపల్ కమిషనర్ సుష్మ, వైస్ చైర్మన్ రేవూరి విజయ పాల్ రెడ్డి , సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు ఆర్పి జయంత్ లాల్ , బండి సారంగపాణి , గందే వెంకన్న, చోలేటి సునందర్, వీరేష్ రావు, బెజ్జంకి కరుణాకర్, పాలకుర్తి తిరుపతి, పున్నం మశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు దుప్పట్లు అందజేస్తున్న ఎస్సై అరుణ్ కుమార్

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్

అక్షర దర్బార్ నర్సంపేట రూరల్: దాతలు అందిస్తున్న సహకారాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామంలో డీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న దాసరి రాజిరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.

హిందీ చార్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు

నర్సంపేట అక్షర దర్బార్: నర్సంపేట రూరల్ మండలంలోని లక్నేపల్లి లో గల బాలాజీ టెక్నో స్కూల్ లో శుక్రవారం "అంతర్జాతీయ హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా "బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ హాజరై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అంతర్జాతీయ హిందీ వేడుకల సందర్భంగా విద్యార్థులకి ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు హిందీ సంబంధిత చార్టులను ప్రదర్శించారు. హిందీ అనేది మన జాతీయ భాష. ఇట్లాంటి భాష మన దేశంలోనే కాకుండా వేరే దేశాలలో కూడా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ భాషను విద్యార్థులందరు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.డి. రియాజుద్దీన్ , తబస్సుమ్,అఫ్రీన్, నరసింహస్వామి, విష్ణులత, బాలకిషన్, లలిత మరియు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

అక్షర దర్బార్, పరకాల: ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగురంగుల ముగ్గులు వేశారు. కళాశాల ప్రిన్సిపల్ కే. సంపత్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్, అధ్యాపకులు మాధవి లతా, పద్మ, రమాదేవి, భవాని, తిరుమల పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న మహిళలు

బిజెపి మండల అధ్యక్షుడుగా

నరహరిశెట్టి రామకృష్ణ

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల బీజేపీ అధ్యక్షుడిగా నరహరిశెట్టి రామకృష్ణను నియమించినట్లు జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కడగంచి రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డికి మరియు మండల బిజెపి నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడానికి కష్టపడతానని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అక్షర దర్బార్, మహాదేవపూర్. మండల కేంద్రముతో పాటు కాలేశ్వరం పెద్దంపేట సూరారం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కొంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ చేయడం వల్ల ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినోదాలు సహకరించాలని ఆయన కోరారు.

కాళేశ్వరం ఎస్సై గా తమాషా రెడ్డి

అక్షర దర్బార్, కాటారం :మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి నియామకమయ్యారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఉత్తర్వులు జారీ చేశారు.పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన తమాషా రెడ్డి బదిలీల్లో భాగంగా కాళేశ్వరంకు వచ్చారు. సోమవారం కాళేశ్వరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

కేశవాపురం ఆలయంలో భక్తుల పూజలు

స్వామి వారిని దర్శించుకున్న చైర్మన్ కంది తిరుపతిరెడ్డి దంపతులు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని కేశవాపురం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం చైర్మన్ కంది పూలమ్మ తిరుపతిరెడ్డి దంపతులు. కంది మనోహర్ రెడ్డి కృష్ణవేణి దంపతులు పాల్గొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ వ్యవస్థాపకులు కంది జితేందర్ రెడ్డి భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయం పోటెత్తింది. కార్యక్రమంలో వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేశవపురం ఆలయంలో పూజలు చేస్తున్న కంది కుటుంబ సభ్యులు

ఘరానా మోసం

- రూ. 40 లక్షలకు ఎగనామం
- రైతులను నిండా ముంచిన మాజీ వార్డు సభ్యుడు
- 2022లో సుమారు 2 వేలకు పైచిలుకు టన్నుల ధాన్యం కొనుగోలు
- తొలుత రూ. 5 లక్షలు చెల్లింపు.. తర్వాత ముఖం చాటేసిన వైనం
- రెండేళ్లుగా అన్నదాతల ముప్పుతిప్పలు
- న్యాయంచేయాలంటూ బాధితుల వేడుకోలు
- వర్ధన్నపేట మండలం చెన్నారంలో ఘటన

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: 62 మంది రైతులను నమ్మించి యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసి వారికి రావాల్సిన రూ. 40 లక్షలు ఇవ్వకుండా చేతులెత్తేసిన బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడి నిర్వాకం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో కలకలం రేపుతోంది. వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని, తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని బాధితులు అప్పటి ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండాపోయింది. ప్రభుత్వం మారడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈక్రమంలోనే ఇటీవల వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. తమకు జరిగిన నష్టాన్ని వివరించి న్యాయంచేయాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

అసలేం జరిగింది..

2022 మే నెలలో వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన సుమారు 62 మంది రైతుల నుంచి యాసంగి వరి ధాన్యాన్ని అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు మెంబర్ అన్నమనేని అశోక్‌రావు కొనుగోలు చేశారు. సుమారు 2 వేలకు పైచిలుకు టన్నులకుగాను రూ. 53 లక్షలు చెల్లించాల్సి ఉంది. ధాన్యం కొన్న వెంటనే రూ.5 లక్షలు ముట్టజెప్పాడు. మిగిలిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వకుండా తిప్పుకుంటున్నాడు. తన వద్ద ధాన్యం కొనుగోలుచేసిన వ్యాపారి మోసగించాడని అశోక్‌రావు చెబుతుం డంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలోనే కరీంనగర్ జిల్లాలోని సదరు వ్యాపారి వద్దకు వెళ్లి ఎడవెల్లిలోని రైస్ మిల్లులో నిల్వ ఉంచిన రూ. 10 లక్షల విలువ గల మూడు లారీల ధాన్యాన్ని తిరిగి తీసుకొచ్చారు. ఇది పోను మిగిలిన సుమారు రూ. 40 లక్షలు ఇవ్వకుండా రెండేండ్లుగా అశోక్‌రావు రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నాడు.

రెండేళ్లుగా ఎదురు చూపులు

రైతుల నుంచి ఒత్తిడి పెరుతుండటంతో చెన్నారం సర్పంచ్‌తోపాటు గ్రామ పెద్దల సమక్షంలో అన్నమనేని అశోక్‌రావు 3-9-2022న ఒప్పంద పత్రం రాసిచ్చాడు. 4 నెలల నుంచి డబ్బులు ఇవ్వలేకపోయానని, ఇట్టి డబ్బులు 15 రోజుల్లో చెల్లిస్తానని, లేకపోతే నాకున్న ఆస్తులు అమ్మి చెల్లిస్తానని అందులో పేర్కొన్నాడు. గడువులోపు డబ్బులు ఇవ్వకపోగా.. అప్పటి వరకు ఉన్న తన ఆస్తులను కుటుంబ సభ్యుల పేర మార్చినట్లు బాధితులు చెబుతున్నారు. అమ్మి ఇవ్వడానికి నా పేరున ఎలాంటి ఆస్తులు లేవని, డబ్బులు చెల్లించలేనని మొండికేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పోలీసులను ఆశ్రయించారు. మామునూర్ పోలీస్‌స్టేషన్‌లో అశోక్‌రావును విచారించినప్పటికీ న్యాయం జరగలేదు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈక్రమంలోనే ఇటీవల వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని బాధితులు వివరించారు. తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇవ్వడంతో వారంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా తమ అశోక్‌రావు నుంచి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

కేటీఆర్ కు మరో షాక్

- బంజారాహిల్స్ పీఎస్ లో కేసు నమోదు
- అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ ఫిర్యాదు

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మరో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసులు ఆయనకు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. నిన్న (గురువారం) ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన సంగతి తెలిసిందే. అయితే విచారణ అనంతరం ఎటువంటి అనుమతి లేకుండా ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు సృష్టించారంటూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పీఎస్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కాగా, ఇప్పటికే ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు మెడకు చుట్టుకుని కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా మరో కేసు నమోదు అవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు.

బామ్మర్దిపై కత్తితో దాడి

- పోలీసుల అదుపులో నిందితుడు
- ఒకరి అడ్డాలో మరొకరు దుకాణం పెట్టుకోవడమే కారణం..
- కొత్తగూడ మండల కేంద్రంలో దారుణం

అక్షరదర్బార్, మహబూబాబాద్: జిల్లాలోని కొత్తగూడ మండలకేంద్రంలో దారుణం జరిగింది. బామ్మర్దిపై బావ కత్తితో దాడి చేయడం కలకలంరేపింది. స్థానికుల కథనం ప్రకారం.. ప్రతి శుక్రవారం జరిగే సంతలో బోళ్ల వ్యాపారం చేసే బావ బామ్మర్దిలు ఒకరి అడ్డాలో మరొకరు దుకాణం పెట్టుకున్నారని ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో నర్సంపేటకి చెందిన రాముపై ముత్తోజీపేటకి చెందిన బావ సదానందం కత్తితో పొడిచాడు. దీంతో రామును దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పోలీసులు బావ సదానందంను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

శాయంపేట బిజెపి కౌన్సిల్ మెంబర్ గా నాగరాజు

అక్షర దర్బార్,శాయంపేట : బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా కానుగుల నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డి

- వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు ఖరారు
- మరో రెండు స్థానాలకు పార్టీ ఎంపిక

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేసి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు వరంగల్– ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. నిజామాబాద్– ఆదిలాబాద్– కరీంనగర్– మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, నిజామాబాద్–అదిలాబాద్– కరీంనగర్– మెదక్–టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది.

శుక్రవారం
10.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- సమ్మెకు దిగిన లారీ యజమానులు
- నిలిచిన 500 బొగ్గు లారీలు
- కిరాయిలు పెంచాలని డిమాండ్
- ఇదివరకే ఎమ్మెల్యే, జీఎం, కోల్ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ కు నివేదించిన అసోసియేషన్ ప్రతినిధులు
- ఒప్పందానికి ముందుకు రాని కోల్ ట్రాన్స్ ఫోర్టు అసోసియేషన్

భూపాలపల్లి ఏరియాలో మోగిన సమ్మె సైరన్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి ఏరియాలో బొగు లారీల సమ్మె సైరన్ మోగింది శుక్రవారం నుండి ఈ సమ్మె మొదలైంది. ది కాకతీయఖని ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు శుక్రవారం ఉదయం నుండి టోకెన్లను నిలుపుదల చేశారు దీంతో ఎక్కడి లారీల అక్కడే నిలిచిపోయాయి. కోల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నిర్లక్ష్యం వల్లనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని బొగ్గు రవాణా చేసే లారీల యజమానులు ఆరోపిస్తున్నారు వివరాలకు వెళితే భూపాలపల్లి ఏరియా బొగ్గు గనుల్లో ఉత్పత్తి అయిన బొగ్గును రాష్ట్రంలోని సిమెంట్, అల్యూమినియం, బిక్స్ పరిశ్రమలకు జీ5, జి10 జి 11 గ్రేడ్ బొగ్గును, లారీల ద్వారా రవాణా జరుగుతుంది. 2022 సంవత్సరంలో ది కాకతీయ ఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్, కోల్డ్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ మధ్య ఒప్పందం జరిగింది ఈ ఒప్పందము 2024 నవంబర్ 1 వరకు ఉంది . తదనంతరము ప్రస్తుత డీజిల్, ఇంజన్ ఆయిల్, విడిభాగాలు తదితర రేట్ల పెంపు అనుసరించి కిరాయి పెంపుదల చేస్తూ తదుపరి ఒప్పందం చేసుకోవాలని నాటి ఒప్పందంలో ఇరువర్గాలు చేసుకున్నాయి. పాత ఒప్పందము 2024 నవంబర్ 1 వరకు గడువు తీరింది. మళ్లీ కిరాయిలు పెంపుదల చేస్తూ ఒప్పందం చేసుకోవాల్సి ఉంది రెండు నెలల 15 రోజులు గడిచినప్పటికీ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ కిరాయిల పెంపుదల విషయమై పట్టించుకోకపోవడంతో బొగ్గు లారీ యజమానులు శుక్రవారం నుండి సమ్మె చేస్తున్నారు. ఈ విషయమై ఈనెల 6న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు, జిఎం రాజశేఖర్ రెడ్డి కి, కోల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షునికి కిరాయిలు పెంచే విషయమై వినతి పత్రము ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అందించారు

కిరాయిలు పెంచేవరకు సమ్మె కొనసాగిస్తాం

- లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రయ్య

పెరిగిన రేట్లకి అనుగుణంగా కిరాయిలు పెంచాలని ఒప్పందం చేసుకునే వరకు లారీల సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రెండు నెలల 15 రోజులు గడువు తీరినప్పటికీ కిరాయిల పెంపు విషయమై కోల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వారు పట్టించుకోవడంలేదని చంద్రయ్య ఆరోపించారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతము ఇదివరకే టోకెన్లు తీసుకున్న లారీలు బొగ్గు రవాణా చేస్తున్నాయి. సోమవారం నుండి ఈ సమ్మె ఇలాగే కొనసాగితే సిమెంటు అల్యూమినియం బ్రిక్స్ పరిశ్రమలకు భూపాలపల్లి నుండి రవాణా బొగ్గు రవాణా పూర్తిగా స్తంభించపోనుంది

వైభవంగా ముక్కోటి ఏకాదశి

కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ఉదయం 4.30 గంటలకు ఉత్తరద్వార గుండా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ఆలయ అర్చక బృందం గరుడ వాహనంపై సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులకు తిరుప్పావై సేవా కాలం,చతుర్వేద పారాయణం, నవహారతులు , విశేష పూజలు నిర్వహించారు. ఉత్తరద్వారం ద్వార భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ మారుతి,స్తానికులు,భక్తులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన మందరగిరి

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం గోవింద నామస్మరణతో మారుమ్రోగింది . శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి భక్తులు స్వామి వారి దర్శనం కోసం అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం అర్చనలుచేసుకున్నారు.ఆలయాన్ని పూలతో అలంకరించటంతో కన్నుల పండుగ కనబడింది. ఆలయం వద్ద భక్తులు భజన కీర్తనలతో ఏకాహంనిర్వహించారు. అభిషేకార్చనల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను పూజారులు భక్తులకు అందజేశారు.

ప్రత్యేక పూజలో చైర్ పర్సన్ సోదా

అక్షర దర్బార్, పరకాల : వైకుంఠ ఏకాదశి సందర్భంగా పరకాల పట్టణంలోని ప్రాచీన ఆలయమైన చెన్నకేశవ స్వామి ఆలయంలోని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ. ఆలయ అర్చకులు చైర్ పర్సన్ కు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మార్క్ ఉమా రఘుపతి గౌడ్, బండి రాణి సదానందం గౌడ్, పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పీసీసీ సభ్యుడుపెండెం రామానంద్

నర్సంపేట అక్షర దర్ప #వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని నర్సంపేట టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ దర్శించుకుని శుక్రవారం పూజలు నిర్వహించారువైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠ వాసుడు దివ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల రాంబాబు పాల్గొన్నారు..

ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటున్న భక్తులు

నర్సంపేటలో పెండెం రామానంద్ పూజలు

పూజల్లో పాల్గొన్న చైర్ పర్సన్ సోదా

నలుగురు ఎస్సైల బదిలీ

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి ఎస్సైగా పనిచేస్తున్న సుధాకర్ టేకుమట్ల ఎస్ఐగా బదిలీ అయ్యారు. భూపాలపల్లి సీసీఎస్ విభాగంలో ఎస్సైలుగా పనిచేస్తున్న సాంబమూర్తి భూపాలపల్లి ఎస్ఐగా బదిలీ కాగా, మరో ఎస్సై రమేష్ పలిమెల ఎస్సైగా బదిలీ అయ్యారు. పలిమెల ఎస్సైగా పనిచేస్తున్న తమాషా రెడ్డి కాళేశ్వరం ఎస్సైగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఉత్తర్వులను జారీ చేశారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై జక్కుల పరమేష్

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

అక్షర దర్బార్, శాయంపేట : ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలే పాటించాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. శుక్రవారం రోడ్డు భద్రతపై మండలంలోని పత్తిపాక గ్రామ ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలని, యువకులు వాహనాలపై ఇస్టానుసారంగా వెళ్లకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపడం, ఒక వాహనంపై ముగ్గురు వ్యక్తులు వెళ్లడం చట్టరీత్యానేరమని హెచ్చరించారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

అక్షర దర్బార్, మహాదేవపూర్:మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా కళాశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు అనంతరం భోగి మంటలను వేసి కళాశాలలో పండగ వాతావరణం సృష్టించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రమేష్, అధ్యాపకులు అబ్దుల్ గని, సమ్మయ్య, సదాశివ సదానందం, సంధ్య, నాగలక్ష్మి, శైలజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు